భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

తల్లాడ: కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. తల్లాడ ఆర్‌బీ గార్డెన్‌లో బుధవారం భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా అన్నారుగూడెం గ్రామానికి చెందిన పలువురు తమకు ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఆమె దృష్టికి తీసుకొచ్చారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు

బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాయి. దీంతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయా పాఠశాలలు ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

మధిర నియోజకవర్గంలో..



ప్రతిభచూపిన భరత్ విద్యార్థులను అభినందిస్తున్న శీలం వెంకటరెడ్డి

● మధిర: మండలంలో 14 హైస్కూల్స్ నుంచి 432మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 402మంది విద్యార్థులు (93.35శాతం) ఉత్తీర్ణుల య్యారు. భరత్ విద్యానికేతన్ విద్యార్థులు శీలం రాజశేఖర్ రెడ్డి, తలపురెడ్డి సత్య భార్గవ్ రెడ్డి 579, చలువాది శైలేష్ 578, నరెడ్ల దేవా హర్ష రెడ్డి 577 మార్కులతో ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ విద్యార్థులను భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, ఎంఈఓ ప్రభాకర్ అభినందించారు.

● ఎర్రుపాలెం: పది పరీక్షల్లో మండలంలో మొత్తం 466మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 452మంది (98శాతం) ఉత్తీర్ణ సాధించారు. మండలంలోని గురుకుల పాఠశాల విద్యార్థిని జె.రిషిత 566మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.



రిషిత (566)

● బోనకల్: మండలంలో 10 ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బాగాంధీ పాఠశాల, ఒక మహాత్మాగాంధీ గురుకుల పాఠశాల, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో మొత్తం 472 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 434 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 92శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రభుత్వ పాఠశాలలో రావినూతల పాఠశాలకు చెందిన శ్రీవల్లి 531 మండల ప్రథమ స్థానంలో నిలిచింది.



శ్రీవల్లి(531)

● ముదిగొండ: మండలంలోని 15 జెడ్పీ ఉన్నత పాఠశాలలు, న్యూలక్ష్మీపురంలోని కేజీబీవీ పాఠశాల, వల్లభిలోని బాలికల ఆశ్రమ పాఠశాలలోని మొత్తం 450మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 427మంది ఫలితాలు సాధించి.. 94.88శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ రమణయ్య తెలిపారు. మేడేపల్లి విద్యార్థి ఆవుల మన్య(569) మండల టాపర్‌గా నిలిచింది.



శ్రీమన్య (569)

● చింతకాని: మండలంలో ఉన్నటువంటి 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంతో పాటు మూడు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు మొత్తం 458మంది పరీక్షకు హాజరు కాగా 431మంది ఉత్తీర్ణత సాధించారు. మండలవ్యాప్తంగా 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. చింతకాని ఉన్నత పాఠశాలకు చెందిన టి.యమున 552 మార్కులను సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ప్రైవేట్‌లో.. నాగులవంచ గ్లోబల్ స్కూల్‌కు చెందిన ఎండీ సోహెల్ 569 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు.



టి.యమున 552 మార్కులు

వైరా నియోజకవర్గంలో..

● వైరా/వైరారూరల్: మండలంలోని ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల్లోని 218మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 198మంది ఉత్తీర్ణత సాధించి, 91శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. గిరిజన బాలికల గురుకుల పాఠశాల నూరు శాతం ఫలితాలు సాధించడంతో పాటు బుడుగు భవ్య 575మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. రెబ్బవరం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన తిరుమలగిరి మాధురి 572 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.



మాధురి (572)

● ఏన్కూరు: మండలంలోని ఏన్కూరు గురుకుల విద్యాలయం నుంచి నూరుశాతం ఉత్తీర్ణత సాధించగా.. జె.సాయికుమార్ 574 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు.



జి.కింగ్ (571)

● కొణిజర్ల: మండలంలో 698 మంది విద్యార్థులకు గానూ 580మంది (83శాతం)తో ఉత్తీర్ణత సాధించారు. అమ్మపాలెంలోని జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యార్థి ఎం.విద్యాసాగర్ 547 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు.



విద్యాసాగర్ (547 మార్కులు)

● కారేపల్లి: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలకు గాను తొమ్మిదిట్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండలంలో 509కి 502 మంది (98.62శాతం) ఉత్తీర్ణత సాధించారు. మాధారం డోలమైట్ మైనింగ్ జేడీఏవీ స్కూల్ విద్యార్థి చాగంటి సాయిమాన్విత 574 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.



సాయిమాన్విత (574)

సత్తుపల్లి నియోజకవర్గంలో..



విద్యార్థిని దుర్గకు స్వీటు తినిపిస్తున్న ఎంఈఓ రాజేశ్వరరావు

● సత్తుపల్లిటౌన్: మండలంలో హైస్కూల్ 94.1 శాతం ఉత్తీర్ణత సాధించాయి. కాకర్లపల్లి హైస్కూల్, తుంబూరు, కిష్టారం, సత్తుపల్లి(పాత సెంటర్), ఎన్‌టీఆర్ నగర్ పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించాయి. కాకర్లపల్లి హైస్కూల్‌కు చెందిన కొనకళ్ల ధనదుర్గ 559 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. 550దాటిన విద్యార్థులను ఎంఈఓ ఎస్.రాజేశ్వరరావు అభినందించారు.

● తల్లాడ: మండలంలో 92.76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తల్లాడ ఎంఈఓ ఎస్.దామోదర ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 167మంది విద్యార్థులు హాజరు కాగా 149మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.కె.ఆసీఫ్ 561 మార్కులతో మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 147మంది పరీక్షలు రాయగా 133మంది ఉత్తీర్ణత సాధించారు. బాలభారతి విద్యాలయం నుంచి ఎస్.లక్ష్మి శ్రీజ 574 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది.



ఆసీఫ్(561)

● వేంసూరు: మండలంలో మొత్తం 220 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 214మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 97శాతం ఉత్తీర్ణత సాధించారు. అడసర్లపాడు హైస్కూల్‌కు చెందిన గాదె లక్ష్మీ ప్రశాంత్ 566మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు.



లక్ష్మీ ప్రశాంత్ 566 మార్కులు

● కల్లూరు: కల్లూరు బాలికోన్నత పాఠశాల నుంచి 36 మంది పరీక్షలు రాయగా 33 మంది(92 శాతం) ఉత్తీర్ణత సాధించగా.. వన్నారపు చస్మిత 545 మార్కులు సాధించింది. గురుకులానికి చెందిన.బి నాగస్రావ్య 558, వై.ఉదయశ్రీ 557 మార్కులతో టాపర్లుగా నిలిచారు.



బి.నాగస్రావ్య (558) మార్కులు

● కల్లూరురూరల్: మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో 247మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 222 మంది ఉత్తీర్ణత సాధించారు. 89.87 శాతం ఉత్తీర్ణత సాధించారు. చంద్రుపట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి 557మార్కులు సాధించి మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. వెన్నవల్లి పాఠశాల నూరుశాతం ఫలితాలు సాధించింది.

● పెనుబల్లి: మండలంలోని మొత్తం విద్యార్థులు 766మంది పరీక్ష రాయగా 758మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 99శాతం ఉత్తీర్ణత సాధించింది. టేకులపల్లి మోడల్‌స్కూల్ నూరుశాతం ఫలితాలు సాధించింది. పాఠశాలకు చెందిన విద్యార్థి శీలం జయశ్రీ 579మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మండలంలోని ఉప్పలచెలక కేజీబీవీ, మహాత్మాజ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాల, మహాత్మాజ్యోతిరావుపూలే బాలుర గురుకుల పాఠశాలలతో పాటు తాళ్లపెంట, లింగగూడెం, లంకపల్లి, కోండ్రుపాడు జెడ్పీ పాఠశాలలు నూరుశాతం ఫలితాలు సాధించాయి. రమేష్ హై స్కూల్ విద్యార్థిని ఎస్.లాస్యసశ్రీ 582 మార్కులు సాధించి ప్రైవేట్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓ సత్యనారాయణ అభినందించారు.



శీలం జయశ్రీ 579 మార్కులు

మధు విద్యాలయం విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

వైరా: ఎస్సెస్సీ ఫలితాల్లో వైరాలోని మధు విద్యాలయం విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈమేరకు విద్యార్థులను పాఠశాల సెక్రటరీ మల్లెంపాటి వీరభద్రరావు అభినందించి మాట్లాడారు. ధనాలకోటి వైష్ణవివర్మ 587 మార్కులతో టాపర్‌గా నిలవగా.. శీలం దీప్తి రెడ్డి 569, ఉప్పెర్ల శ్రావ్య 567, గారపాటి నాగమల్లేశ్వరి 564, షేక్ ఫయాజ్ 561, జంగా లోహితాస్య 559, బాగం తరుణ్ 557, పామర్తి ప్రణయ్‌కుమార్ 556, శీలం చరణ్‌గౌతమ్‌రెడ్డి 550 మార్కులు సాధించారని మరో 9మంది 500కు పైగా మార్కులు సాధించారన్నారు. వైస్ చైర్మన్ ఎం.ప్రసాదరావు, ట్రెజరర్ నర్మద, ప్రిన్సిపాళ్లు రాంబాబు, డీవీఆర్.చారి, ఎస్.రాజేంద్రప్రసాద్ సౌజన్య, అశ్విన్‌బాబు పాల్గొన్నారు.

● వైరా: వైరాలోని వాణీ వివేకానంద పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని యాజమాన్య బాధ్యులు కోటేశ్వరరావు, వాణి తెలిపారు. ఎల్.వికాస్ 566, జి.కావ్యశ్రీ 557, ఆర్.కీర్తిశ్రీ 556, సి.సౌమ్యశ్రీ 556, కె.చందన 551మార్కులు సాధించారని పేర్కొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి: సత్తుపల్లిలోని డాక్టర్ కేకేఆర్ సీఎస్‌ఆర్ ఆదిత్య పాఠశాల విద్యార్థిని గోలి కార్తీకరెడ్డి 571మార్కులతో ఎస్సెస్సీలో ప్రతిభ చాటింది. వాణి విద్యాలయం, వీ.వీ.విద్యాలయం పాఠశాలలకు చెందిన సాయిశ్రీ అమిత్ 577, అంకిత్‌రెడ్డి 574 మార్కులు సాధించగా కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గొరంట్ల వంశీకృష్ణ అభినందించారు. టాలెంట్ పాఠశాల విద్యార్థిని చక్రపు సహస్ర 584 మార్కులు, జలధాని తన్మయిశ్రీజ 582 మార్కులు సాధించారని కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు తెలిపారు. విశ్వశాంతి విద్యాలయంలో హర్షియా 569మార్కులు సాధించిందని ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, కేపీఆర్ పాఠశాలలో నవనిశ్రీ 561, మణిదీప్ 558మార్కులు సాధించారని కరస్పాండెంట్ మందపాటి ప్రభాకర్‌రెడ్డి, కొప్పుల ప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ వెల్లడించారు. ఇక నారాయణ పాఠశాలలో కె.మనోహర్షవర్ధన్ 561, సాయిసమీర్, జె.మహంత్ 566 మార్కులు సాధించగా ప్రిన్సిపాల్ రామ్మూర్తి, ఏజీఎం రాంకీ అభినందించారు.